

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 20 జూన్ 2025 | పేజీలు : 04

# అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా ప్రజలు చురుగ్గా పాల్గొనాలి

**- విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త**

ఈ నెల 21వతేదీ శనివారం నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా ప్రజలు చురుగ్గా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో యోగాంధ్ర కార్యక్రమం, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన యోగాంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమం అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్‌లో నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో దాదాపు 5 వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. జిల్లా మొత్తం 100 మంది మాస్టర్ ట్రైనర్లు, 6504 మంది ట్రైనర్లు రిజిస్టర్ చేసుకుని వున్నారని, శిక్షణ పూర్తి చేసుకున్న పౌరులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సంతకంతో ఎక్సలెన్సీ లేదా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయిలో యోగాంధ్ర సందర్భంగా 14 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా, అందులో గెలుపొందిన అనంతపురం జిల్లా నుండి 27 మందిని విజయవాడకు పంపడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లాకు చెందిన వారు 8 విభాగాల్లో విజయం సాధించి బహుమతులు గెలుపొందారన్నారు. వీరందరు 21 తేదీ విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొనే యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సచివాలయ స్థాయిలో యోగా కార్యక్రమంలో పాల్గొంటారని, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు కూడా మూడు రోజులపాటు వేర్వేరుగా సచివాలయ స్థాయిలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీల్లో వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ఆయుష్ అధికారి డాక్టర్ రామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొ 'రేటు' చదువులు బాదుడే... బాదుడు...!



- ❖ అడ్డగోలుగా ప్రైవేట్ స్కూళ్ల దోపిడి ❖ పాశ్చాత్యవిద్య అంటూ పరోక్షవసూళ్లు
- ❖ కొన్ని పాఠశాలల్లో 25శాతం, కార్పోరేట్ స్కూళ్లలో 50శాతం వరకు పెంపు
- ❖ విద్యార్థులకు పుస్తకాలు బరువు..తల్లితండ్రులకు ఫీజులు బరువు
- ❖ విద్యాశాఖ అధికారుల నిబంధనలు బేఖాతరు ❖ బెంబేలెత్తుతున్న తల్లితండ్రులు

**నల్లమాడ జూన్ 19 ప్రభాతవార్త,**

పేద-ధనిక అనే తేడాలేకుండా అన్ని వర్గాలకు సమానవిద్య అందాలనే లక్ష్యంతో రాజ్యాంగంలో పొందుపరచబడిన చట్టానికి పరోక్షంగా తూట్లు పడుతున్నాయి. ప్రభుత్వపాఠశాలల్లో విద్యాప్రమాణాలు తగ్గుతుండడంతో అదేఅదునుగా భావించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాశ్చాత్యవిద్య ముసుగులో వేల నుండి లక్షల వరకు ఫీజులు వసూళ్లుచేస్తున్నారు. దీంతో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాల పిల్లలు పోటీకి అనుగుణంగా మెరుగైన విద్యాప్రమాణాలకు దూరం అవుతున్నారు. కొంతమంది పిల్లలకు నాణ్యమైన చదువుల కోసం అప్పులు చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే ఒక్క చదువు తప్ప అన్నిసౌకర్యాలలోను ప్రైవేట్ పాఠశాలలు వెనుకంజలోనే ఉన్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులకు అర్హతప్రమాణాలు ఎక్కువగా ఉండి సైతం ప్రైవేట్ చదువులతో పోటీపడలేకపోతుండడం విచారించదగ్గ విషయంగా ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణాలోపం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. పాఠశాలల్లో మౌళికసదుపాయాలు, పాఠశాల ఆవరణ, పరిశుభ్రతల్లో ముందంజలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు అధికారుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల బాధ్యతారహిత బోధనలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల హాజరుశాతం క్రమేణా తగ్గిపోతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం తగ్గిపోతుండడం ఆందోళన కల్గించేఅంశంగా ఉంది. సగటున నెలకు ఒక్కోవిద్యార్థిపై రూ. 3వేలకు పైగా ప్రభుత్వం ఖర్చుపెడుతున్నా సామాన్య కుటుంబాల పిల్లల విద్యాప్రమాణాలు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. దీన్ని ఆసరాచేసుకున్న ప్రైవైట్ యాజమాన్యాలు ఈ-టెక్నో, ఐఐటి, ఇంగ్లీష్ ప్రాధాన్యం లాంటి లోగోలను చూపిస్తూ, కరపత్రాలలో పాఠశాలల బిల్డింగ్, ఆవరణలను లేనిది ఉన్నట్టుగా గ్రాఫిక్‌లు చేసి పాఠశాలలకు విద్యార్థులు ఆకర్షణకు గురయ్యే విధంగా జిమ్మిక్కులు చేస్తూ ఎన్‌కేజీ నుండి ఐదవతరగతి వరకు ప్రైవైట్ పాఠశాలల యాజమాన్యాలు వారే సొంతంగా పాఠ్యపుస్తకాలను ముద్రించి బుక్కులఫీజులు అంటూ విద్యార్థుల తల్లితండ్రుల నుండి పరోక్షంగా వేల రూపాలయలను వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలపై విద్యాహక్కు చట్టాలు వర్తించవేమో, అధికారుల లోపాయికారి ఒప్పందమేమో కాని విద్యార్థుల నుండి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో ప్రవేట్ యాజామాన్యాలు వసూళ్లు చేస్తున్నాయి. పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెంచుకున్న తల్లితండ్రుల ఆశను కార్పోరేటు యాజమాన్యాలు చక్కగా సొమ్ము చేసుకుంటున్నాయి. ఎల్‌కేజీ నుంచి 10వ తరగతి వరకు రూ.45వేల నుంచి రూ.1.50లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఫీజులతో పాటు పుస్తకాలకు రూ.6వేల నుంచి 10వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. వీటితో పాటు అడ్మిషన్ ఫీజును కూడ వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు కార్పోరేటు విద్యాసంస్థలపై కన్నెత్తి చూడకపోవడంతో అవినీతి ఆరోపణలకు దారితీస్తోంది. ప్రైవేటు, కార్పోరేటు పాఠశాలలో ఏటేటా ఫీజులు మోగిస్తుండడంతో విద్యార్థుల తల్లితండ్రులకు భరంగా మారుతున్నారు. పలు ప్రైవేటు బడుల్లో ముఖ్యంగా కార్పోరేటు, ఇంటర్‌నేషనల్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా రుసుములను పెంచుతున్నాయి. 2025-26 విద్యాసంవత్సరంలో కొన్ని పాఠశాలలు ఏకంగా 25శాతం వరకు పెంచేశాయి. కార్పోరేటు, ఇంటర్‌నేషనల్ పాఠశాలలు 40-50శాతం భారం మోపుతున్నాయి. ఇప్పటికే చాలా బడులు కొత్త రుసుము వివరాలను తల్లితండ్రులకు తెలిజేశారు. దీనిపై తల్లితండ్రులు ప్రశ్నిస్తే తాము సిబ్బందికి వేతనాలను పెంచాలంటూ కొన్ని పాఠశాలల యాజమాన్యాలు వాదిస్తున్నాయి.అయితే సిబ్బందకి అరకొరగా పెంచి మిగిలిన మొత్తాన్ని జేబులో వేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రవేట్ పాఠశాలలో ఫీజులు తడిసిమమోపెడు అవుతుండడంతో విద్యార్థుల తల్లితండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాలంలో విద్యావ్యవస్థపై పెట్టుబడిదారుల పెత్తనం పెరిగిపోతోందని, అభివృద్ది చెందుతున్న మనం భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. రాజ్యాంగం హక్కుల ప్రకారం విద్యఅనేది ఉచితంగా పొందాల్సిన హక్కుగా ఉండగా, ప్రస్తుతం విద్యను బహింగమార్కెట్‌లో కొనాల్సిరావడం చింతించాల్సిన అంశమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాపమంతా పలు ప్రభుత్వాలు తీసుకున్న లోపభూయిష్ట నిర్ణయాలేనని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ పాఠశాలలను అన్నివిధాల నియంత్రించి ధనిక వర్గాలతో పాటు పేదవర్గాల పిల్లలకు సమానవిద్య అందేటట్లు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# జగన్.. నీలా దొంగ డిగ్రీలతో నారా లోకేష్ రాలేదు

- జగన్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్‌పిలకు 120 ట్యాబ్‌ల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అంబికా, కమీషనర్ బాలస్వామి
- తల్లికి వందనంపై విమర్శల మీద స్పందించిన దగ్గుపాటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఆర్‌పికి ట్యాబ్ అందచేస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త**

వైసిపి అధినేత జగన్‌రెడ్డి లా మంత్రి నారా లోకేష్ దొంగ డిగ్రీలతోనూ, 10వ తరగతిలో కాపీలు కొట్టి రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. అనంతపురం నగరంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్‌పిలకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ, నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, మెప్మా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 720 మంది ఆర్‌పిలకు ట్యాబ్‌లు మంజూరు కాగా అనంతపురం నగరంలో 120 మందికి గురువారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో మహిళలు అడుగు బయట పెట్టాలంటేనే భయపడే పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ఈ రోజు వారు ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది సిఎం చంద్రబాబు వలనేనన్నారు. మెప్మాలో ఆర్పీలు గతంలో అన్ని మాన్యువల్ గా తమ పని చేసేవారని ఇప్పుడు ట్యాబ్‌ల ద్వారా డిజిటలైజేషన్ అవుతుందన్నారు. 30 వేల రూపాయల ఖరీదు చేసే ట్యాబ్‌ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఈ రోజు ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోందన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు వున్నా అందరికీ 13 వేల రూపాయల చొప్పున జమ చేయడం జరుగుతోందన్నారు. అయితే మంత్రి నారా లోకేష్ పిల్లల నుండి 2 వేలు తీసుకుంటున్నారంటూ వైసిపి విమర్శలు చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్‌రెడ్డి చేసినట్టుగా అందరూ చేస్తారనుకోవద్దన్నారు. మంత్రి నారా లోకేష్ ఒక క్రమశిక్షణ కలిగిన కుటుంబం నుండి వచ్చారని ఆయనకు నీలాగా అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. కేవలం పాఠశాల అభివృద్ధి కోసం మాత్రమే 2వేల రూపాయలు తీసుకుంటున్నారని, ఈ పథకంపై విమర్శలు చేస్తే మహిళలే తగిన సమాధానం చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పోరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, నాగసుధ, కార్పోరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహ, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి తొండపునాటి రమేష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మోహన్, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, ముస్తాక్, సికిందర్, బండి కాశీవిశ్వనాథ్, రూపనగుడి రవిరాయల్, సుంకన్న, బెస్త పవన్‌కుమార్, సరిపుటి శ్రీకాంత్, డాక్టర్ హరి, తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హరనాథరెడ్డి రాజీనామా

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో**



అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హరినాథ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, విజయవాడ వారికి లేఖ రాశారు. తన రాజీనామా లేఖలో ఈ విధంగా పేర్కొన్నారు. రాచమల్లు హరినాథరెడ్డి అను నేను మొట్టమొదటగా 2019 డిసెంబర్ 31వ తేదీన అప్పటి ప్రభుత్వం ఒక జీవో జారీ చేస్తూ అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా విధులు నిర్వహించాను. అనంతపురం జిల్లాలో కన్విక్షన్ రేటు మా కోర్టులోనే ఎక్కువగా ఉందనే విషయం మీకు తెలుసు. కేవలం ప్రభుత్వం మారిందనే కారణంతో, మమ్ములను తొలగించాలనే ఉద్దేశంతో మాకు కారణాలు తెలపకుండా తొలగించమని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాజీనామా చేస్తున్నాను. ఈ రాజీనామాను సహృదయంతో స్వీకరించవలసిందిగా కోరుచున్నాను అని హరినాథ రెడ్డి లేఖ రాశారు.

# ఆర్డీటీని కాపాడుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- అనంతపురం జిల్లాలో ఆర్డిటి లేకపోతే నష్టపోయేది పేద ప్రజలే
- 16 రోజుల పాదయాత్రలో 220 కిలోమీటర్లు వెంట నడిచిన ప్రజలు
- ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధించకపోతే మరో కార్యక్రమంతో ప్రజా ఉద్యమం
- పాదయాత్రలో పాల్గొన్న జిల్లా వైసీపీ నాయకులు



పాదయాత్ర ముగింపు సభలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య



పాదయాత్రలో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**కళ్యాణదుర్గం జూన్ 20 ప్రభాతవార్త :**

కరువు జిల్లా అనంతపురం వరప్రసాదిని అయిన బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం కాపాడుకోవడంలో, ఎఫ్ సి ఆర్ ఏ నిధుల సాధనలో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం విఫలమైందని కళ్యాణదుర్గం సమన్వయకర్త పాదయాత్ర వ్యూహకర్త తలారి రంగయ్య ఘాటుగా విమర్శించారు. 16 రోజులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గం 220 కిలోమీటర్ల పొడవున సాగిన పాదయాత్ర గురువారం కళ్యాణదుర్గం చేరుకొని ముగించారు. పాదయాత్రలో నియోజకవర్గ వ్యాప్తంగా నే కాకుండా జిల్లా వ్యాప్తంగా నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా పాదయాత్రను ఆపలేకపోయిన వైనం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర వ్యూహకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్డిటి సంస్థను కాపాడుకోకపోతే పేదరికంలో ఉన్న పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ప్రభుత్వాలు సైతం అమలు చేయలేని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను వ్యవసాయం, విద్య, వైద్యం,ఉపాధి కల్పన, మహిళా ఆర్థిక స్వాలంబన, గృహ నిర్మాణం లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి పేదల గుండెల్లో గుడి కట్టుకున్న ఏకైక సంస్థ ఆర్డీటీ సంస్థని రక్షించుకోకపోతే భావితరాలు కూడా ముందుకు సాగని పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో మరో కార్యక్రమానికి రూపకల్పన చేసి ప్రజా ఉద్యమం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పాల్గొన్న అనంత వెంకటరామిరెడ్డి ప్రసంగిస్తూ కరువు జిల్లా అనంతపురంలో 50 సంవత్సరాలకు పైగా పేద ప్రజలకు అండగా నిలిచి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఆర్డిటిని

మిగతా 4లో...

# ఎమ్మెల్యే మేడం.... ఒకసారి ఇటు చూడండి..!

- అధికారులకు కప్పం కడుతున్నారని మద్యం ప్రియులు చర్చించుకుంటున్నారు
- అందుకనే ఇంత జరుగుతున్న చూడనట్లు వ్యవహారిస్తున్నారని బహిరంగ చర్చ

**నార్పల జూన్ 19, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మూడు మద్యం షాపులు ఉన్నాయి. అలాగే నార్పల మండలంలోని గూగూడు గ్రామంలో ఒక మద్యం షాపు ఉంది. " ఎమ్మెల్యే మేడం ఒకసారి ఇటు చూడండి " అని మందు బాబులు లబోదిబోమంటున్నారు. అందరికీ తెలిసిన విషయం ఏందంటే ప్రభుత్వ షరతులు ఏ ఒక్క మద్యం షాపులోనూ కనిపించడం లేదు. అధిక ధరలతో మద్యం విక్రయాలు చేస్తున్నారని పలు పత్రికల్లో వచ్చినప్పటికీ ఒక్కొక్క మందు బాటిల్ మీద 10 రూపాయలు అధికంగా తీసుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ వారు కనీసం వైన్ షాపుల దగ్గరకు వచ్చి తనిఖీ చేయడం లేదని మందుబాబులు వాపోతున్నారు. ఇలా అయితే రాష్ట్ర ప్రభుత్వం అందించిన తల్లికి వందనం పథకం ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని అధిక మద్యం విక్రయాల ద్వారా వైన్ షాప్ యజమాను సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అధిక భారాన్ని మేము మోయలేక పోతున్నాం ఎమ్మెల్యే మేడం గారు అంటూ మందుబాబులు చర్చించుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ వారు మమ్మల్ని ఎలాగో పట్టించుకోవడం లేదు. కనీసం మీరైనా మా గోడును విని ఒక్కొక్క మందు బాటిల్ మీద అధిక ధరలు వసూలు చేస్తున్న మద్యం షాపులను తనిఖీలు చేయాలని కోరుతున్నాము. ప్రతి షాప్ లోనూ చీప్ ధర రూ. 100 ఉండగా రూ. 110 కి, మ్యాన్షన్ హౌస్ ధర రూ. 200 ఉండగా రూ. 210 కి, ఓల్డ్ అడ్మిరియల్ రూ. 130 ఉండగా రూ. 140 కి, బీర్ రూ. 200 ఉండగా 210 కి ఇలా 10 రూపాయలు అదనంగా నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ అధిక భారాన్ని పాత్రికేయులకు విన్నవించుకోగా వారు పత్రికల్లో ముద్రించినప్పటికీ ఎక్సైజ్ శాఖ వారు మాపై కనికరం చూపడం లేదు. అధికారులకు కప్పం కడుతున్నారని మందుబాబులు చర్చించుకుంటున్నారు. అందుకని ఇంత జరుగుతున్న చూడనట్లు వ్యవహారిస్తున్నారని బహిరంగ చర్చ.ఈ అధిక ధరల వల్ల రోజుకి ఒక్కొక్క షాపుకి 30 నుంచి 40 వేల రూపాయల వరకు ఆదాయం వస్తుందంటున్నారు. ఈ అధిగ ధరలు ఇలాగే ఉంటే సింగనమల నియోజకవర్గం నార్పల మండలం గూగూడు గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన గూగూడు ఉత్సవాలు త్వరలో దాదాపు 15 రోజులు పాటు జరగబోతున్నాయి. మన రాష్ట్రం నుండే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో గూగూడు కుల్లాయి స్వామి ఉత్సవాలలో పాల్గొనే ఈ పరిస్థితుల్లో మద్యం అధిక ధరలతో విక్రయాలు చేస్తే మద్యం యజమానులు అధిక మొత్తంలో సొమ్ము చేసుకోవడమే కాకుండా, ప్రభుత్వానికి చెడ్డ పేరు కూడా వస్తుందని తెలియజేస్తున్నాం. ఇప్పటికే దాదాపు 10 నుంచి 15 రోజులు అవుతుంది అధిక ధరలతో మద్యం షాపుల యజమాను మా జేబులను ఖాళీ చేస్తున్నారు. ఎమ్మెల్యే మేడం మీరు కలుగజేసుకొని ఎక్సైజ్ శాఖ వారిని తనిఖీలు చేయించాలనీ, నిబంధనలకు విరుద్ధంగా, ఇస్టాను రాజ్యాంగ అధిక ధరలతో మద్యం విక్రయిస్తున్న షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

# నిస్వార్థ సేవకుడు ఫాదర్ ఫెర్రర్

- ఘనంగా 16వ వర్థంతి వేడుకలు



ఫెర్రర్ మాట్ వద్ద నివాళులర్పిస్తున్న అన్నే ఫెర్రర్



సందర్శకులను ఆప్యాయంగా పలకరిస్తున్న అన్నే ఫెర్రర్

**బత్తలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త**

కరువు జిల్లాలో బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం నిస్వార్థ సేవకుడుగా మన్ననలు పొందిన ఆర్డీటి సేవా సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 18వ వర్థంతి సందర్భంగా సంస్థ డైరెక్టర్లు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రమైన బత్తలపల్లి గురువారం ఫాదర్ ఘాట్ను పుష్పాలతోఅలంకరించారు. సంస్థలో పని చేస్తున్న వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ఘాట్ వద్ద నివాళులర్పించారు. పరులు కోసం నిస్వార్థ సేవలు అందిస్తున్న ఆలోచనలను ఆదరణలో చూపిన దయామయుడుగా కీర్తించారు. జిల్లాలో మూడు అదునాతన ఆసుపత్రులను నిర్మించి అన్ని వర్గాలకు వైద్యసేవలు అందించడం, జిల్లా కేంద్రంలో కుటుంబనియంత్రణ ఆసుపత్రి ఏర్పాటు, బత్తలపల్లిలో ఎయిడ్స్ రోగులకు ఆసుపత్రి ఏర్పాటు తదితర సమాచారంను మాద్కు విచ్చేసిన వారు ఆసక్తిగా తిలకించారు. మహిళలకు, చూనసిక వికలాంగులకు వికలాంగులకు తదితరులకు అన్నివిధాలా ఆదుకుంటున్నట్లు వివరించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో ఫాదర్ ఫెర్రర్ వర్థంతి వేడుకలను ఘనంగా జరుపుతున్నారు.. సంజీవపురం, సూర్యచంద్రాపురం, డి.చెర్లోపల్లి గ్రామాల్లోని ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్ బత్తలపల్లిలోని ఫాదర్ పెర్రర్ మాట్ వద్ద నివాళులర్పించారు. మాట్ వద్దరు వచ్చిన పలువురు ఆప్యాయంగా పలకరించారు. అసిటి రీజనల్ డైరెక్టర్ ప్రమీల. మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, మెయిన్టెనెన్స్ మేనేజర్ హనుమంతరెడ్డి, సీవీటీ కాటమయ్యతో పాటు ఆసుపత్రి సిబ్బంది ఆర్థిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రైల్వే లైన్ పనులు పూర్తయినా... స్టేషన్‌కు రాని రైలు!** 4 >>

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.17,28,777చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వెళ్లిన ఆశా వర్కర్పద్మావతమ్మకు రూ.60వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాసుల్ చంద్రమోహన్, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, ముంతా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

- రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరమ్ (ఆర్ఎస్ఎఫ్) రాష్ట్ర ప్లినరీ సమావేశాలు కడప వేదికగా, ఆగష్టు 23, 24 తేదీలలో జరుగుతున్నాయని, జయప్రదం చేయాలనీ ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్ కోరారు. గురువారం ఎస్కెయులో ఆర్ఎస్ఎఫ్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలని ఏమాత్రం పాటించకుండా కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్లు, అడ్మిషన్స్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ అంటూ కొట్లాది రూపాయల వ్యాపారం శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు చేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల పేరుతో భారీ దోపిడీ చేస్తున్నాయనారు. దీనిపై ఆర్ఎస్ఎఫ్ పోరాటబాట పెట్టానుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజినేయులు, రాష్ట్ర అధ్యక్షులు మండ్ల రమేష్, నాయకులు మంద విజయ్, బంగారు తిరుపత్తయ్య, కే.ఓబులేసు, ఆర్ఎస్ఎఫ్ ఎస్కెయు నాయకులు శివ, వీర, సురేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## సిఐ పట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

- జివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ నాయక్

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో పోలీసులకే రక్షణ కరువైతే ఎలా ఉంటుందో నిన్నటి రాత్రి స్పష్టంగా తెలిసింది అనంతపురం పట్టణంలో యాసిన్ అనే వ్యక్తి రోడ్డుపై కారును అడ్డంగా పెట్టడమే కాకుండా పక్కకి వెళ్ళండి ప్రశ్నించిన అనంతపురం గిరిజన జాతికి చెందిన ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ నాయక్ పట్ల దురుసుగా ప్రవర్తించిన తీరు చూస్తే యావత్ పోలీస్ జాతికే సిగ్గుచేటుగా అనిపిస్తుంది ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలకు అండదండలుగా ఉండాల్సిన పోలీసులు పట్లే ఇటువంటి కొంతమంది అధికార దాహం, అండదండలు కలిగినటువంటి వ్యక్తులు ఇలా ప్రవర్తించే తీరు చూస్తే పోలీసులకే రక్షణ లేకుండా పోతే ప్రజాస్వామ్యం ఎక్కడుందో స్పష్టంగా అర్థం అవుతుందని శివశంకర్ నాయక్ జివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మండిపడ్డారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికైనా అనంతపురం జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణ స్పందించి భవిష్యత్తులో పోలీసులకు రక్షణ ఉండాలంటే యాసిన్ లాంటి చీడపురోగులను తక్షణ అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, అధికార పార్టీ అని చెప్పి క్రిమినల్స్ సహాయం చేస్తే పాముకు పాలుకు పోసినట్లే అవుతుందని అధికారం ఎవరికి శాశ్వతం కాదని అలా అని చెప్పి పోలీసులు తమను తాము కాపాడుకోవడంలో విఫలమైతే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆయన తెలిపారు.

## ఫాదర్ పెర్రర్ పేద ప్రజలకు ఆశాజ్యోతి

- 16వ వర్ధంతిలో సాకే హరి



ఫాదర్ విన్సెంట్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

పేద ప్రజలకు సేవలందించడంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. గురువారం ఫాదర్ విన్సెంట్ పెర్రర్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. స్పెయిన్ దేశంలో పుట్టిన విన్సెంట్ పెర్రర్ అనంత కరువు జిల్లాను కాపాడాలని కళలుకని అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 21 జిల్లాల్లో ఆర్డీటీ సేవలను కొనసాగించారని ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో సేవలందించారన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు సుగామంచి శ్రీనివాసులు, సాకే మల్లీ కార్జున, సమత సైనిక్ దళ్ సాకే గోవర్ధన్, డాక్టర్ నాగరాజు, సింగర్ రామాంజినేయులు, జేఏసీ నాయకులు రామకృష్ణ. రాకెట్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆకులేడులో యోగాంధ్ర



యోగా చేస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామ సచివాలయం వద్ద గురువారం తహశీల్దారు శేషారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచు సుభాషిని అధ్యక్షతన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 21వ తేదిన విశాఖలో నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రహంతుల్లా, నాగభూషణ, మోహన్నాయుడు, నవీన్కుమార్, సుబ్రహ్మణ్యం, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, విఆర్ఓ నిరంజన్రెడ్డి, రామాంజినేయులు, సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## యోగా ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చు

- ఎండిడిఓ తేజోష్ణ



యోగా చేయటం ద్వార కలిగే ప్రయోజనాలను వివరిస్తున్న దృశ్యం

పామిడి, జూన్ 19 ప్రభాతవార్త

యోగా చేయటం ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని అందువల్ల ప్రతిరోజూ యోగా చేయటాన్ని నిత్యకృత్యంగా మార్చుకోవాలని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించి యోగా చేయటం ద్వార కలిగే ప్రయోజనాలను వివరిస్తూ యోగా ఆసనాలను వేయించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ యోగా మానశిక వత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంపొందిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. కార్యదర్శి అశ్వర్థమనాయుడు మాట్లాడుతూ యోగా చేయటం ద్వార రోగాలను దూరం చేయవచ్చని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ యోగా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆయుర్వేధ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన విద్యనే కాదు విజ్ఞానాన్ని కూడా అందిస్తుందన్నారు. యోగా ట్రైనర్ సంధ్య మాట్లాడుతూ శారీరక మానశిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దేహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పవన్కళ్యాన్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్దే శ్రేణుల లక్ష్యం కావాలి

- శ్రేణులకు ఉద్బోదించిన జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్



అహూడ చైర్మెన్ను సన్మానిస్తున్న జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు బృందం

పామిడి, జూన్ 19 ప్రభాతవార్త

జనసేనపార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాన్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్దే శ్రేణుల లక్ష్యం కావాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు అహూడా చైర్మెన్ టి.సి.వరుణ్ శ్రేణులకు ఉద్బోదించారు. పామిడికి చెందిన జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు బృందం గురువారం అహూడా చైర్మెన్ టి.సి.వరుణ్ను కలిసి ఘనంగా సన్మానించింది. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయంలో పవన్కళ్యాన్ కీలకంగా వ్యవహరించారని ఈక్రమంలో ప్రజలు అప్పగించిన బాద్యతలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాన్ సమర్దవంతంగా నిర్వహిస్తూనే రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. పామిడి పార్టీ కార్యకళాపాలపై చర్చించగా గత కొంతకాలంగా పార్టీకి ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నామని ఈక్రమంలో పార్టీలోని కొంతమంది మాకు చెప్పకుండా ఎలా కార్యక్రమాలను చేపడుతారని మరోసారి ఇలా జరిగితే చూస్తూ ఊరుకోమని అంటున్నారని కత్రిమల సుబ్బు బృందం టి.సి.వరుణ్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన పవన్కళ్యాన్ జనసేనపార్టీని స్థాపించినది అందరి కోసం అందువల్ల ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు ఉన్నట్లైతే సమీక్షించి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. టి.సి.వరుణ్ను కలిసిన వారిలో జనసైనికులు అడ్వకేట్ సతీష్, షేక్షావలి, జమీర్, వడ్డే రాము, సిద్ద, చిన్న అశోక్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

- ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి

పామిడి, జూన్ 19 ప్రభాతవార్త



యోగాతోనే మనిషికి ఒత్తిడి తొలగిపోయి మానశిక ప్రశాంతత లభిస్తుందని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. ఈనెల 21న శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని గ్రామ వార్డు సచివాలయాల్లో నిర్దేశించిన ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలంతా బాగస్వాములై జయప్రదం చేయాలని గురువారం 'ప్రభాతవార్త' ద్వార ఎంపిడిఓ తేజోష్ణ తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ను ఆరోగ్యాంధ్రప్రదేశ్గా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఈక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాన్ నేతృత్వంలో విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా డేను నిర్వహిస్తూ ప్రపంచ రికార్డ్ సృష్టిస్తున్నారంటూ అదేరోజు మండల వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయాల్లో నిర్దేశించిన ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు ఉద్యోగులు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

## ఆర్డీటీకి ఎఫ్సీఆర్ఏ రెన్యువల్ చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సి కాలనీలోని ప్రజలు

కూడేరు, జూన్ 19 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో నిరుపేదలకు 50 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్సీఆర్ఏ వెంటనే రెన్యువల్ చేయాలని కరుట్లపల్లి గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎస్సి కాలనీలోని ఆర్డీటి స్కూల్ నుంచి ర్యాలీగా వెళ్లి ఊరు మధ్యలోని శివాలయం వద్ద గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అందరూ ముక్త కఠంతో ఆర్డీటీని సమష్టిగా పోరాడి కాపాడుకుందామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విదేశాల నుంచి దాతలు అందిస్తున్న విరాళాల సేకరణకు అనువుగా ఫారిన్ కంట్రిబ్యూటరీ రెగ్యులేటరీ యాక్ట్ (ఎఫ్సీఆర్ఏ)ను కేంద్రప్రభుత్వం వెంటనే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసే కేంద్రప్రభుత్వం ఈ ఏడాది ఎఫ్సీఆర్ఏ రెన్యువల్ చేయకుండా నిలపడం దారుణమన్నారు. రాయలసీమతో పాటు తెలంగాణలో సైతం సేవలందిస్తున్న ఆర్డీటీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షతంగా సుమారు వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు మద్దతుగా పాల్గొన్నారు.

## వ్యభిచారం గృహం నిర్వహిస్తున్న మహిళా అరెస్ట్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 19, ప్రభాతవార్త

అనంతపురం టౌన్ హౌసింగ్ బోర్డు కాలనీ నందు ఒక ఇంట్లో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నారు అనే సమాచారం పై అనంతపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు సిబ్బంది రైడ్ చేసి వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న కే.లక్ష్మి ను అరెస్ట్ చేసి ఒక బాధితరాలిని రెస్క్యూ చేసి , నిర్వాహకురాలు అయిన కే.లక్ష్మి పై కేస్ నమోదు చేశావని టూ టౌన్ సిఐ శ్రీకాంత్ చెప్పారు. అనంతపురం టౌన్ లో వ్యభిచార గృహాలు నిర్వహిస్తే వారిపై కేసు రిజిస్టర్ చేసి రిమాండ్ కి పంపి కఠిన మైన చర్యలు తీసుకుంటాము, ఎక్కడైనా వ్యభిచారం నిర్వహిస్తూ వుంటే మాకు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటాము అనే శ్రీకాంత్ తెలియజేశారు.

## దళిత బాలికకు జరిగిన అన్యాయం పై నిరసనలు

- కళ్లకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహాం వద్ద నిరసన

బుక్కరాయసముద్రం జూన్ 19 ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహాం వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న వైకాపా ఎస్సీసెల్ నాయకులు

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలోని ఏడుగుర్రాళ్లపల్లి గ్రామంలో దళిత పేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డకు జరిగిన అన్యాయాన్ని పై గురువారం అనంతపురం నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున కళ్ళకు గంతలు కట్టుకొని నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగ దళిత నాయకులు మాట్లడుతూ కూటమి ప్రభుత్వంలో కళ్ళు మూసుకొని కామాందులు 18 మంది సామూహికంగా అమ్మాయిని బలాత్కారం చేశారని, దళిత బిడ్డ గోష కనిపించలేదా దీని పైన ఎనలేని పోరాటం చేస్తూ మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త సాకే శైలజనాథ్ అమ్మాయికి న్యాయం జరగాలి దళిత కుటుంబంలో పుట్టినటువంటి అమ్మాయికి న్యాయం జరగాలన్నారు. పెద్ద ఎత్తున వేలమందితో నిరసన కార్యక్రమం చేపట్టడానికి మొదలు పెడితే పోలీసులు అనుమతి ఇవ్వకుండా,గ్రామంలో 30 యాక్టు అమల్లో ఉందని వెళ్ళకుండ పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. వైకాపా నాయకులు జిల్లా ఎస్పీని కలసి అనుమతి తీసుకొని గ్రామానికి పోయి ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెన్నోబిలేసు, వడియంపేట అంజి,సాకే శివశంకర్,రాప్తాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిపి ఓబిలేసు,రోటరీపురం వజ్రం గంగరాజు,కడవకొల్లు విష్ణునారాయణ,రైల్వే వెంకటేష్,గార్లదిన్నె నాగరాజు,ఆకుతోటపల్లి మాజీ సర్పంచు సాకే ఆనంద్,బండారు నాగేష్,బండారు మారుతీ,సాకే అంజి.బ్యాంక్ మల్లేష్,సాకే జయరాం తదితిరులు పాల్గొన్నారు.

## కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేస్తాం

-టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్బాబు



సమావేశంలో మాట్లడుతున్న టిడిపి అధికార ప్రతినిధి శ్రీధర్బాబు

బుక్కరాయసముద్రం జూన్ 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు తగు న్యాయం చేస్తామని అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్బాబు అన్నారు.గురువారం గుంతకల్ నియోజకవర్గం గుంతకల్ రూరల్ అబ్జర్వర్ గా గుంతకల్ నియోజకవర్గం పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం గుంతకల్ శాసన సభ్యలు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనంతపురం టిడిపి అధికార ప్రతినిధి శ్రీధర్బాబు పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ టిడిపి క్రమశిక్షణకు మారుపేరని పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు కృషివల్లే ఈ రోజు టిడిపి అధికారంలోకి వచి ్చందన్నారు.నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తుంది,ఇప్పుడు గుర్తింపు రాకపోతే మరోసారి గుర్తింపు ఇస్తారు.ఎలాంటి ఆందోళన చెందనవసరంలేదు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి పార్టీకి అందరూ కష్టపడి పనిచేయాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచు హుస్సేన్ మృతి

- మంచి నేతను కోల్పోయాం : వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జూన్ 19 ప్రభాతవార్త



మాజీ సర్పంచు హుస్సేన్ (ఫైల్ఫోటో)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత, మాజీ సర్పంచు హుస్సేన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విజయవాడకు వ్యక్తిగత పనిపై వెళ్లి తిరిగి వస్తుండగా సత్యనపల్లి వద్ద ఆయన ప్రయాణిస్తున్న ఆర్టిసి బస్సు లారీని ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయితీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా సర్పంచుగా హుస్సేన్ ఎన్నికయ్యారు. మరోమారు సైతం ప్రజా మద్దతుతో సర్పంచుగా ఎన్నికకాగా, రెండు పర్యాయాలు అతని సతీమణి ఆశాబి సర్పంచుగా ఎన్నికై ప్రస్తుతం కూడా కొనసాగుతున్నారు. కమ్యునిస్టు నేతగా రాజీవ్ కాలనీ పరిధిలో వేలాది మంది పేదలకు ఇంటి పట్టాలు ఇప్పించి ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పేదల నేతగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నేతగా, రూరల్ మండల నాయకునిగా కొనసాగుతున్నారు. హుస్సేన్ మృతి పట్ల వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సమర్ధవంతమైన నేతను వైసిపి కోల్పోయిందన్నారు. నిరంతరం పేదల సంక్షేమం, ప్రజా సమస్యలపై పోరాడే నేత అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. రాజీవ్ కాలనీకి శుక్రవారం తెల్లవారు జాముకు మృత దేహం చేరుకుంటుందని, మధ్యాహ్నం అంత్యక్రియలు జరుగుతాయని సన్నిహితులు పేర్కొన్నారు. హుస్సేన్ మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత



ప్రజలతో కలసి యోగా చేస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, జూన్ 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కాటీగాని కాల్వా గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని డీపీవో నాగరాజు నాయుడు, ఎంపీడీఓ దివాకర్, ఈఓ ఆర్డీ వెంకట నాయుడు, సర్పంచ్ శీలక శారద ఆదినారాయణ రెడ్డి,కురుకుంట పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శి సర్దార్ వలి తెలియజేశారు. గురువారం కాటిగాని కాల్వా గ్రామ పంచాయతీ లో నివసించే ప్రజలతో యోగాసనాలు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెలరోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లాలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సందర్భంగా గురువారం కాటి గానికాల్వాగ్రామపంచాయతీలోని సచివాలయంలో గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, కార్మికులతో కలిసి యోగాసనాలు వేయడం జరిగిందని ఈయోగాతో ఆనందం, ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడం తో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూడాలి

- పంచాయతీ కార్మికులకు తెలిపిన అధికారులు.



పంచాయతీలో శానిటేషన్ పనులు పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, జూన్ 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీలో ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి, ప్రతిరోజు ఇంటి ఇంటికి పోయి తడి పొడి చెత్త సేకరించి గ్రామంలోని వీధుల్లో ఎక్కడా చెత్త నిలువ ఉంచకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ పంచాయతీ లోని కార్మికులకు డీపీవో నాగరాజు నాయుడు, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు,గ్రామ సర్పంచ్ కృష్ణయ్య,కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా తెలియజేశారు. గురువారం కక్కల పల్లి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి హిదయాతుల్లా తో కలసి వారు కార్మికులు చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మండలంలో కక్కల పల్లి గ్రామపంచాయతీ జనాభా పరంగా పెద్ద పంచాయతీ కావున గ్రామంలో ఎక్కడ శానిటేషన్ సమస్య తలెత్త కుండా చూసుకోవలసిన బాధ్యత పంచాయతీ కార్మికులుగా మీపై ఉందని కావున గ్రామంలో ప్రతిరోజు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడంతో పాటు ఇంటిం టికి వెళ్లి ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి ఆ చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి గ్రామాన్ని పరిశుభ గ్రామంగా ఉంచాలని అయన పంచాయతీ కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం రూరల్ జూన్ 19 ప్రభాతవార్త



చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంలో తయారైన ఎరువును పరిశీలిస్తున్న అధికారులు

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంలో వర్మీ కంపోస్టో ఎరువును తయారు చేసి గ్రామంలో కావలసిన రైతులకు అందజేయడం జరుగుతుందని డీపీవో నాగరాజు నాయుడు, ఎంపీడీవో దివాకర్,డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్వలి తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం కాటి గాని కాలువ గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని వారు గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి తో కలిసి సందర్శించి వాటిలోని వానపాముల నుంచి తయారైన ఎరువును పరిశీలించి, గ్రామంలోని పలు వీధుల్లో కార్మికులు ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి వాటిని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి వాటి నుంచి ఎరువును తయారుచేయడం జరిగిందని తయారుచేసిన ఎరువును గ్రామంలో కావలసిన రైతులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో, అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పుట్టిన రోజు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవడానికి తామంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్చరణ్ యాదవ్, గంగరాజు, చామలూరు రాజు, రఫి, చౌడప్ప, చిరంజీవి, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## 24న వాహనాల వేలం

అనంతపురం కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త



ఈ నెల 24వతేదీ ఉదయం 10.00 గంటలకు అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్లో 23 ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు సిఐ జగదీష్ తెలిపారు. ఆసక్తి గల వారు 3 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చన్నారు. వేలం ముగిసిన తరువాత వేలం దక్కని వారికి 3 వేల రూపాయలు డిపాజిట్ డబ్బులు తిరిగి చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాలకు సిఐ జగదీష్ 9346010581, ఎస్ఐ కె.ప్రసాద్ 9346917088, కానిస్టేబుల్ ఎం.హనుమంతు 986608488కు సంప్రదించాలని సిఐ తెలిపారు.

**పబ్లిక్ నోటీస్**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారుడు డిసిబి బ్యాంక్ వారు పసుపులేటి కుమార్ మరియు పసుపులేటి పావని వారికి ఋణ సదుపాయం చేయుటకు అంగీకరించినారు. కానీ లింక్ డాక్యుమెంట్లు, విక్రయ దస్తావేజు 22.12.95 vide doct No. 79/96 మరియు దస్తావేజు 24.07.2001 vide doct No. 6589/2001 ఒరిజినల్ పత్రము పోగొట్టుకున్నారు. కావున ఎవరికైనా పైన కనబరిచిన ఒరిజినల్ విక్రయ పత్రము దొరికినయడల క్రింద తెలిపిన అడ్రసుకు అందజేయవలసినదిగా కోరడమైనది. ఒక వేళ ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజుల లోపల దొరకని యెడల నఖలు కాపీ మరియు ఇతర ఒరిజినల్ విక్రయ పత్రము తీసుకొని ఋణము ఇచ్చుటకు నా కక్షిదారుని బ్యాంక్ వారు ముందుకు పోవుదురని తెలియజేదయమైనది. ఇట్లు

**P.V. ANUPAMA,** Advocate
Anantapur. M.No: 9866243800

**In the Court of the Ist Addl.District Judge, ANANTAPURAMU**
**I.A.543/2024 and I.A.544/2024 in O.S.No: 84/2018**

Between:
Yalamanchi Govindu and another
**...Petitioners/Plaintiffs**
and
Y.Kesanna and others..
**...Respondants/ Defendants**

**Notice to Respondant No:1**

**R1:** Y.Kesanna, S/o Y.Sathyanarayana, R/of Chinnampalli Village, Anantapuramu Mandal.

పై నెంబరు కేసులో **IA No. 543/2024 and I.A.NO.544/2024** నెంబర్లలో రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 23/06/2025 ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు. (కోర్టు ఉత్తర్వుల మేరకు)

**S.K.Narendra Reddy, Advocate**
**Anantapuramu, Cell: 9059502469**

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - REQUEST FOR PROPOSALS NOTIFICATION**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | 151 to 181/MPLADS/General Funds /2025-26/TO |
| 2. | Scope of work | Providing of CC Roads, Drains, Precast RCC Posts and panels and Water supply in the various places in the town, |
| 3. | No. of works | 29 Nos |
| 3. | Estimate Cost | Rs. 1.70 to 17.00 Lakhs |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

# అనంత రైతుకు సహకారమందిస్తే ఎలాంటి పంటలైనా పండించగలరు..

- ఇందుకు ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు.. ఎమ్మెల్యే పరిటాల సునీత..



పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జూన్ 19 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు సహకారమందిస్తే ఎలాంటి పంటలనైనా పండించగలరని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు అని ఆమె తెలిపారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప కుటుంబ సభ్యులు సాగు చేసిన బార్హి రకం ఖర్జుర మొక్కలను ఆమె పరిశీలించారు. పంట గురించి ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. పంట ఏ రకం, దిగుబడులు ఎంత వస్తాయి వంటి వాటి గురించి ఆరా తీశారు. బార్హి అనేది సౌదీ అరేబియా వారితో ఎంఓయూ చేసుకొని ఒక మొక్కను 3వేల 6వందలకు రవాణాతో కలిపి కొనుగోలు చేసినట్టు రైతు తెలిపారు. ఒక ఎకరానికి 75మొక్కలు నుంచి 100 మొక్కల వరకు నాటుతారని, ఒక ఎకరానికి 5.40లక్షల పెట్టుబడి వస్తుందన్నారు. 3సంవత్సరాలకు కాపుకు వస్తుందని, కాపుకు వచ్చాక ఎక్స్ పోర్ట్ ద్వారా ఒక ఎకరా పంటకు 3లక్షలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతు నారాయణప్ప కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఎడారి ప్రాంతంలో పండించే పంటలను కూడా ఇక్కడ పండించడం చాలా అభినందనీయమన్నారు. ఈ రకం ఖర్జూరం తియ్యగా, మెత్తగా ఉండటం వలన మంచి గిరాకీ ఉంటుందన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి, క్రిష్ణగిరి, పావగడ తాలూకా నాగేపల్లి దగ్గర సుమారు 4వేల ఖర్జూర మొక్కలు ఫామ్ టిస్ ఫామ్ పేరుతో సాగుచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా 33శాతం సబ్సిడీ సౌకర్యం కల్పించడానికి అంగీకరించిందని వివరించారు. రైతులు సాంప్రదాయ పంటలు కాకుండా ఇలా భిన్నంగా మంచి మార్కెట్ ఉన్న పంటలను పండించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# సఖి కేంద్రంలో ప్రతినెల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం,వైద్యం జూన్ 19 ప్రభాతవార్త**

జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అములు చేస్తుందని వీటి పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆవరణలో జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖీకేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను జిల్లా మహిళ శిశు అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి, ఆర్‌యంఓ. డాక్టర్ హేమలత, అర్బన్ తహశీల్దార్ హరిలతోకలసి సఖీ కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అములు చేస్తుందని వీటి పై మహిళలకు నెలలా అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. సఖీకేంద్రంలో ఎంతమంది సిబ్బందిఉన్నారు, మహిళలు సఖీ కేంద్రానికి ఎలాంటి సమస్యలతో వస్తున్నారు వారికి అందించే సేవలు వివరాలను పరిశీలించారు. 24/7 గంటలు సఖీకేంద్రంలో సేవలు అందుబాటులో ఉంటాయని, సఖీ కేంద్రానికి సమస్యలతో వచ్చే మహిళలకు కౌన్సిలింగ్, వైద్యసేవలు, న్యాయ సలహాలు, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి, ఆపద నుండి ఆదుకోవడం, రక్షణ కల్పించడం వంటి సేవలు మహిళలకు అందించడం జరుగుతుందని, 2006 నుండి జిల్లా లో గృహ హింస చట్టం క్రింద 1914 కేసులు నమోదు చేయడం జరిగిందని, అందులో 1290 కేసులు పరిష్కరం చేయడం జరిగిందని, 592 కేసులు కోర్టు విచారణలో ఉన్నాయని, 32 కేసులు రక్షణ అధికారి విచారణలో ఉన్నాయని సఖి కేంద్ర మేనేజర్ శాంతామణి కలెక్టర్‌కి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ యం ఓ పద్మజ, , డిసి పి ఓ మంజునాథ్, ఎస్పై భారతి, సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సిలర్ ఏ.నర్మద, డేటా ఎంట్రీ ఆపరేటర్ గీతమ్మ, హోంగార్డులు పి ఆర్ భారతి, షకీర్ భాషా తదితరులు పాల్గొన్నారు.



సఖి కేంద్రంలో తనిఖీలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

# పివికెకె ఐటి కళాశాలలో పాలిసెట్ 2025 పై అవగాహన సదస్సుకు విశేష స్పందన



అవగాహన కల్పిస్తున్న ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జె.వి.సురేశ్ బాబు

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో**

నగరంలోని స్థానిక రుద్రంపేట వద్ద గల పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్-2025 అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా పల్లె వెంకట కృష్ణ కిషోర్ విద్యార్థులకు అమూల్యమైన సూచనలు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జె.వి.సురేశ్ బాబు, పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల పిన్సిపాల్ డా.జి.యన్.యస్ వైభవ్, పాలిసెట్ కౌన్సిలింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జె.వి.సురేశ్ బాబు మాట్లాడుతూ.. జూన్ 21 నుండి జూన్ 28 వరకు జిల్లాలో గల 4 కేంద్రాలలో అనంతపురము, కళ్యాణదుర్గం, తాడిపత్రి, హిందూపురము ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో సర్టిఫికెట్ పరిశీలన జరుగునని, జూన్ 25 నుంచి జూలై 1 వరకు ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చని, జులై 4న సీట్లు కేటాయింపు జరుగునని తెలిపారు. పివికెకె, ఐటి పాలిటెక్నిక్ కళాశాల పిన్సిపాల్ డా.జి.యన్.యస్ వైభవ్ మాట్లాడుతూ..కౌన్సిలింగ్ సమయంలో కాలేజీల ఎంపికను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సుకు 200 మంది విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి కె.శ్రీకాంత్ రెడ్డి, అకడెమిక్ డీన్ డా వై.సంతోష్ కుమార్ రెడ్డి, ఐటి పిన్సిపాల్ డా రమేష్ బాబు, పాలిటెక్నిక్ అన్ని విభాగాదిపతులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

# రైల్వే లైన్ పనులు పూర్తయిన స్టేషన్‌కు రాని రైలు!

## ఎమ్మెల్యే ,ఎంపీ స్పందించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు

## కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ వద్ద గంటల తరబడి ఆగుతున్న ప్యాసింజర్ రైలు




కంబదూరు రైల్వే స్టేషన్ భవన నిర్మాణం

**కంబదూరు, జూన్ 19, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ కు సంబంధించిన రైల్వే లైన్ పనులు పూర్తయిన రైలు రాకపోవడంతో రైల్వే ప్రయాణికులు, మండల ప్రజలు రైల్వే అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి, కదిరిదేవరపల్లి ప్యాసింజర్ రైలు ప్రస్తుతం కంబదూరు మండల పరిధిలోని కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ వరకు రైలు సర్వీస్ ను కొనసాగిస్తూ ఉండడంతో ఆ రైలును కంబదూరు రైల్వే స్టేషన్ వరకు నడపాలని ప్రయాణికులు రైల్వే అధికారులను కోరుతున్నారు. కంబదూరు సమీపంలోని అండేపల్లి, కొత్తపల్లి, వంటారెడ్డి పల్లి, కోటగుడ్డం , జెల్లిపల్లి, అచ్చంపల్లి, చెన్నంపల్లి తదితర గ్రామాల ప్రజలు ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం నిత్యం వెళ్తూ ఉంటారు. దీంతో కంబదూరు ప్రాంతంలో రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ అక్కడికి రైలు రాకపోవడంతో సుమారు 10 కిలోమీటర్ల మేర ప్రయాణించి రైలు ఎక్కువ వలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. కదిరిదేవరపల్లి రైల్వేటేషన్ వద్ద ఈ ప్యాసింజర్ రైలు గంటల తరబడి ఆపుతూ ఉండడంతో ఆ సమయంలో కంబదూరుకు రైలు నడిపితే బాగుంటుందని ప్రయాణికులు భావిస్తున్నారు. కావున ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ స్పందించి దక్షిణ మధ్య రైల్వే అధికారులతో చర్చలు జరిపి కంబదూరు వరకు కదిరిదేవరపల్లి, తిరుపతి ప్యాసింజర్ రైలు సర్వీస్ ను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీటితోపాటు రైల్వే స్టేషన్ లలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని రైల్వే ప్రయాణికులు వేడుకుంటున్నారు.




కదిరిదేవరపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఆగివున్న ప్యాసింజర్ రైలు

# 21న యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనండి

-యోగాంధ్ర పోటీల్లో విజేత భావనను అభినందించిన ఎమ్మెల్యే



మొదటి బహుమతి సాధించిన భావనను అభినందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో అర్బన్ నియోజకవర్గ ప్రజలంతా పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. నగరంలోని పిటిసి మైదానంలో 5వేల మందితో యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగాంధ్ర కార్యక్రమం వుంటుందన్నారు. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా పాల్గొంటున్నారని వివరించారు. యోగాంధ్ర సందర్భంగా 14 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా అందులో జిల్లాలో మొదటి బహుమతి సాధించిన భావనను ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యేను భావన కలవగా కమీషనర్ బాలస్వామితో కలిసి ఆమెను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురం జిల్లాకు చెందిన వారు 8విభాగాల్లో విజయం సాధించి బహుమతులు గెలుపొందడం సంతోషంగా వుందన్నారు. వీరందరు 21 తేదీ విశాఖపట్టణంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొనే యోగా కార్యక్రమంలో బహుమతులు అందుకుంటారన్నారు. జిల్లా కేంద్రంలో వుండే ప్రజా ప్రతినిధులు, అధికారులు, సీనియర్ సిటిజన్స్, విద్యార్థులు అన్ని వర్గాలవారు యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంపూర్ణంగా ఆరోగ్యంగా వుండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఏడాది యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పేలా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి

**తాడిపత్రిటౌన్, జూన్ 19 ప్రభాతవార్త**

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అన్నారు. గురువారం తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలో వున్న హిందూ స్మశానవాటికలో జరుగుతున్నపనులను ఎమ్మెల్యేపరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడిపత్రి పట్టణ అభివృద్ధితో పాటు హిందూ స్మశానవాటికనుకూడా అభివృద్ధి చేస్తామన్నారు. స్మశానవాటిక అభివృద్ధికి హిందువులంతా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# స్పీడ్ స్కేటింగ్ ఇన్ లైన్ విభాగంలో సత్తా



బండి జయసూర్యమ్మ

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం చెందిన 8 ఏళ్ల చిన్నారి బండి జయసూర్యమ్మ స్పీడ్ స్కేటింగ్ ఇన్ లైన్ విభాగంలో ప్రతిభ కనబరిచింది. ఈ నెల 12 నుండి 14వ తేదీలలో 2-స్టేట్ జోనల్ ర్యాంకింగ్ ఓపెన్ ఛాంపియన్షిప్స్ 2025 జోన్1 తిరుపతిలో జరిగిన స్పీడ్ స్కేటింగ్ విభాగంలో చిన్నారి ప్రతిభ కనపరిచింది. రింక్ 5 (500+) రింక్6 రోడ్ 3 1 లాప్ ఈ విభాగంలో వరుసగా 2 గోల్డ్స్, 1 సిల్వర్ తన కైవసం చేసుకుంది. ఇందుకు గాను కోచ్ నాగేంద్ర, తల్లితండ్రులు బండి ముత్యాలయ్య రోహిణీ జిల్లా వాసులు అభినదిచ్చారు.

# మున్సిపల్ స్థలాల కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోండి..

- మున్సిపల్ అధికారుల రివ్యూలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం..



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలో మున్సిపల్ స్థలాల కబ్జాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ బాలాస్వామితో నగరంలో పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆరా తీశారు. ఇంకా ఎక్కడెక్కడ డ్రైనేజీలు నిర్మించాలి, రోడ్లు ఎక్కడ దెబ్బతిన్నాయన్నది తెలుసుకున్నారు. వీటి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే కొత్తగా నిర్మించాల్సిన విద్యుత్ సబ్ స్టేషన్ల కోసం స్థలాలను సేకరించాలన్నారు. మున్సిపల్ స్థలల కబ్జాలపై ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ బోర్డులు పెట్టి వీలైతే స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ మీద ఉదయం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలనలు ఉండాలన్నారు. రోడ్లపై చెత్తా చెదారం వేసే వారికి మొదటి సారి హెచ్చరికలు ఆ తర్వాత జరిమానాలు విధించాలన్నారు. ప్లాస్టిక్ పై ప్రస్తుతం జరుగుతున్న రైడ్స్ మీద ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వీటిని ఇంకా విస్తృతం చేయాలన్నారు. అనంతను సుందర అనంతగా మార్చటానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరాలి

-కష్టపడ్డ వారికే పార్టీ పదవులు

-నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం చంద్రబాబు కల్పించారు

-సంస్థాగత కమిటీల ఎంపిక కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, జూన్ 19 ప్రభాతవార్త**

రానున్న స్థానిక ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పరిటాలరవి కల్యాణ మండపంలో ఆపార్టీ పట్టణఅధ్యక్షులు బండారుఆనంద్ అధ్యక్షతన సంస్థాగత కమిటీల ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుంతకల్లు నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునే అవకాశం కల్పించారని కొనియాడారు. కేవలం 40 రోజుల్లో ఇక్కడికి వచ్చిన తనను అక్కున చేర్చుకొని ఊహించని విజయాన్ని కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ మరువలేనన్నారు. పార్టీ విజయం వెనుక కార్యకర్తల శ్రమ ఎంతో వుందని, వారే పార్టీకి పునాది లాంటి వారన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంతగా ఒక కోటి 40 లక్షలకు పైగా సభ్యత్వాలు టిడిపి సొంతమన్నారు. వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైసిపి పాలనలో జరిగిన అరాచకాలతో విసిగిపోయిన ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళుతూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. పార్టీ పటిష్టత కోసం ఎంతోమంది నాయకులు డబ్బులను ఖర్చు చేసుకొని ఆర్థికంగా దెబ్బతిన్నారన్నారు. అలాంటి వారి రుణం తీర్చుకునే అవకాశం తనకు దక్కిందన్నారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో సర్పంచు నుండి జెడ్‌పిటిసి వరకు, బూత్ కన్వీనర్ల నుండి కౌన్సిలర్లుగా చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. వైసిపి పార్టీ భూస్థాపితం కావాలంటే అందుకు ప్రతి కార్యకర్త ఎంతో ధైర్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, అబ్జర్వర్లు తిమ్మయ్యచౌదరి, తులసిరెడ్డి, ఆవుల కృష్ణయ్య, పార్టీ నాయకులు, జెడ్‌పిటిసి కదిరప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, కె.సి హరి, పత్తి హిమబిందు, పాల మల్లికార్జున, గుజిరి మహమ్మద్‌ఖాజా, చిప్పగిరి ప్రతాప్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

# సేవ్ ఆర్డిటి పేరుతో ఈనెల 22న అనంతపురంలో సీనియర్ క్రికెటర్లు ర్యాలీ

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో**

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి)ను పరిరక్షించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్డిటికీ విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్‌సిఆర్ఏ అనుమతిలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సీనియర్ క్రికెటర్లు రంగంలో దిగారు. ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులకు వినతిపత్రం ఇవ్వనున్నారు. ఆర్డిటి వ్యవస్థాపకులు, సామాజిక సేవకుడు విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సీనియర్ క్రికెటర్లు సమావేశమై ఆర్డిటి గురించి, ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతి రాకపోవడంపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంతో పాటు పలు జిల్లాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుతో సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు పునరుద్ధరించకపోవడంపై సీనియర్ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య నుంచి ఆర్డిటిని కాపాడాలని సీనియర్ క్రికెటర్లు ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 22 తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ ర్యాలీ అనంతపురంలోని టవర్ క్లాక్ వద్ద ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. వివిధ రంగాలలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేసిన, ముఖ్యంగా క్రికెట్ రంగంలో గణనీయమైన కృషి చేసిన ఆర్డిటికీ మా సమిష్టి మద్దతును ప్రదర్శించడం ఈ ర్యాలీ ఉద్దేశ్యం అని సీనియర్ క్రికెటర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్లందరూ పాటు క్రీడా అభిమానులందరూ పాల్గొనాలని సీనియర్ క్రికెటర్లు విజ్ఞప్తి చేశారు. 22వ తేదీన ఉదయం ఎనిమిదిన్నర గంటలకు స్థానిక టవర్ క్లాక్ వద్ద జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తొలిత సమావేశమై ఆ తర్వాత ర్యాలీ నిర్వహిస్తారు. ర్యాలీ పూర్తి అయిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్రల్ విగ్రహం వద్ద ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సీనియర్ క్రికెటర్లు నిర్ణయించారు. గురువారం జరిగిన సీనియర్ క్రికెటర్ల సమావేశంలో సీనియర్ క్రికెటర్లు అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వి.భీమలింగ రెడ్డి( సీనియర్ ఆటగాడు), షాబుద్దీన్ (మాజీ రంజీ ట్రోఫీ ఆటగాడు), డి.సురేష్, మచ్చా రామలింగారెడ్డి, రాఘువేంద్రరావు ఎం.కమలాకర్ నాయుడు, జి సీతారామారావు, టీవీ చంద్రమోహన్ రెడ్డి, బడ్డీ శ్రీధర్, కే.మహేష్, జి.మురళి, విజయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌కు ఎఫ్‌సిఆర్ఏ సమస్యపై సీనియర్ క్రికెటర్ సమావేశమైన దృశ్యం

# ఆర్డీటీని కాపాడుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

మొదటిపేజి తరువాయి...

ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటోందో ప్రజలు గమనించాలన్నారు. రాజకీయాలకు కుల మతాలకు వర్గవన్న విభేదాలకు అతీతంగా ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు విస్తరించి పనులు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం అమారుసమన్నారు. ఇప్పటికే పేద విద్యార్థులు కార్పొరేట్ విద్యకు దూరమయ్యారని, పేద ప్రజలు కూడా కార్పొరేట్ వైద్యం తీయించుకోలేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదురవుతున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. పాదయాత్రలో నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ జెండాతో పాటు జాతీయ జెండాలను చేతపట్టి జన ప్రభంజనమై పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు మహాలక్ష్మిశ్రీనివాస్ కోటం విజయభాస్కర్ రెడ్డి గోరంట్ల మాధవ్ బోయ గిరిజమ్మ చందన శివాజీ స్థానిక నాయకులు బోయ తిప్పేస్వామి, తలారి వెంకటేశులు, గోపారం శ్రీనివాసులు, సుధీర్, రఘునాథరెడ్డి, హనుమంత రెడ్డి, సూర్యనారాయణ, వివిధ మండలాల కన్వీనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



పాదయాత్రలో పాల్గొన్న జిల్లా నాయకులు

# ఆత్మహత్యనుఆపే ప్రయత్నంలో కిందకు పడి చేనేత కార్మికుడి మృతి

**ధర్మవరం, జూన్ 19(ప్రభాతవార్త)**

ఆత్మహత్యను ఆపే క్రమంలో ఓ చేనేత కార్మికుడు కిందకుపడి మృతిచెందిన సంఘటన గురువారం పట్టణంలోని చంద్రబాబునగర్ లో చోటు చేసుకుంది..టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని చంద్రబాబునగర్ కు చెందిన నాగరాజు, వనిత దంపతుల కుమారుడు దేవరపల్లి జయకుమార్(25) మగ్గం నేస్తూ తల్లిదండ్రులకు తోడుగా ఉండేవాడు. అయితే 3నెలలక్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కుడికాలు విరిగింది. దీంతో మగ్గం నేయలేక కుటుంబ అవసరాలకు అప్పులు చేశాడు. దీంతో మనస్థాపానికి గురై ఇంటిలో ఉరివేసుకుంటుండగా గమనించిన తల్లి వనిత, చెల్లెలు కోమల అడ్డుకుంటున్న క్రమంలో జయకుమార్ కిందకు పడ్డాడు. అయితే కింద మగ్గానికి ఉన్న ఇనుప రాడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయంతెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగితెలుసుకున్నారు. వారు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ఆస్పత్రికి తరలించారు. మృతునికి వివాహం కాలేదు.



దేవరపల్లి జయకుమార్ (ఫైల్ ఫోటో)